వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 08 మే 2025


## వైభవంగా వాసవి మాత జయంతి వేడుకలు



4 లో

# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

రాయచోటి, మే 7ప్రభాత వార్త

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఇందులో భాగంగా వారి అభివృద్ధికి అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్ ఆవరణలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో చెన్నై యాక్సెస్ హెల్త్ కేర్ ఫ్రీడం ట్రస్ట్ వారి సహకారంతో 150 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.50లక్షల విలువైన కృత్రిమ కాళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, జేసి ఆదర్శ్ రాజేంద్రన్ విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాళ్ళను పంపిణీ చేశారు. నంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ తోడ్పాటును అందిపుచ్చుకొని విభిన్న ప్రతిభావంతులు అభివృద్ధి చెందాలన్నారు. జిల్లాలోని 150 మంది కాళ్లు కోల్పోయిన విభిన్న ప్రతిభావంతులకు సంబంధించి ఈ ఏడాది మార్చి మొదటి వారంలో కృత్రిమ కాళ్ళ కొరకు కొలతలు తీసుకోవడం జరిగిందన్నారు. అతి తక్కువ కాలంలోనే వీరందరికీ చెన్నైకి చెందిన యాక్సిస్ హెల్త్ కేర్ ఫ్రీడం ట్రస్ట్ ఆర్థిక సహకారంతో నేడు రూ.50 లక్షలు విలువైన ఆధునిక కృత్రిమ కాళ్ళు అమర్చడం జరిగిందన్నారు. మన జిల్లా వారు ఇంత మంది లబ్ధి పొందడం ఎంతో సంతోషకరం. వీరి జీవితాల్లో మార్పు తీసుకురావడం గొప్ప విషయంఖి అన్నారు. ఇందుకు కృషి చేసిన విభిన్న ప్రతిభావంతుల శాఖ మరియు చెన్నై యాక్సెస్ హెల్త్ కేర్ ఫ్రీడం ట్రస్ట్ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సేవా కార్యక్రమం నిరాడంబరంగా ఎంతో ప్రభావవంతంగా జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తి, సహకారంతో భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు జరగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చెన్నై యాక్సెస్ హెల్త్ కేర్ ఫ్రీడం ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ సుందర్ మాట్లాడుతూ తమ ట్రస్ట్ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉండటం గర్వంగా ఉంది. మరిన్ని సహాయ కార్యక్రమాలకు




తాము సిద్ధంగా ఉన్నాంఖి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్.వి.క్రిష్ణ కిషోర్, వారి సిబ్బంది, చెన్నై యాక్సెస్ హెల్త్ కేర్ ఫ్రీడం ట్రస్ట్ ప్రతినిధులు, విభిన్న ప్రతిభావంతులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారిక లాంచనాలతో సుగవాసి పాలకొండ్రాయుడు అంత్యక్రియల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, మే 07 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజంపేట మాజీ ఎంపీ మరియు రాయచోటి మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు అంత్యక్రియల నిర్వహణ అధికారిక లాంచనాలతో గురువారం ఉదయం 09:00 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయచోటి మాజీ ఎమ్మెల్యే సుగువాసి పాలకొండ్రాయుడు మంగళవారం ఉదయం మరణించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయన అంత్యక్రియలను అధికారిక లాంచనాలతో గురువారం ఉదయం నిర్వహించేందుకు కావలసిన ఏర్పాట్ల కోసం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మరియు ఇతర అధికారులకు వివిధ సూచనలను చేసినట్లుగా ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాలకొండ రాయుడుకు నివాళులర్పించిన మంత్రి



రాయచోటి మే 7 ప్రభాతవార్త

రాయచోటిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ రాయుడు పార్థివ దేహానికి నివాళులర్పించిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. అనంతరం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళా శ్రీనివాస్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి పాలకొండ రాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ, ఉమ్మడి కడప జిల్లాలో పాలకొండ రాయుడు గొప్ప నాయకుడు అని అన్నారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరామర్శించారు. వారి మరణం రాష్ట్రానికి, తెలుగుదేశం పార్టీకి, ప్రజలందరికీ తీరని లోటు అని ఎంపీగా, ఎమ్మెల్యేగా 4 దశాబ్దాల పాటు రాజకీయాల్లో ఉన్న ఆయన జీవితం ఇండిపెండెంట్ గా, జనతా పార్టీ నుంచి ప్రారంభమైంది.అని అన్నారు.ప్రజల కోసమే రాజకీయ జీవితం ప్రారంభించిన గొప్ప నాయకుడు పాలకొండ రాయుడు ఆయన మరణం చాలా బాధాకరం అని అన్నారు. చంద్రబాబు నాయుడు, పార్టీ తరపున వారికి సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చామన్నారు వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని చంద్రబాబు లోకేష్ భరోసా ఇచ్చారు వారి కుటుంబ సేవలను భవిష్యత్తుల్లో పార్టీ వినియోగించుకుంటుంది అని తెలిపారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉషశ్రీ

రాయచోటి మే 7 ప్రభాత వార్త



జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా ఆపాలి. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం. చేసిన వారు, చేయించుకున్న వారు, ప్రోత్సహించిన వారు చట్ట ప్రకారం శిక్షార్హులు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉషశ్రీ తెలిపారు. బుధవారం స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయంలోని తన ఛాంబర్లో డీఎంహెచ్ఓ అధ్యక్షతన జిల్లా అడ్వైజరి కమిటీ పిసిపిఎన్డిటి ఆక్ట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తిని మెరుగుపరచడానికి పిసిపిఎన్డిటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి అన్ని శాఖల వారు సహాయ సహకారాలను అందించాలని కోరారు. నిబంధనలు అతిక్రమించిన ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ డెమో దేవసిరోమని మాట్లాడుతూ... లింగ నిర్ధారణ నిషేధ చట్టం, భేటీ బచావో బేటి పడావో, సేవ్ ద గర్ల్ చైల్డ్ మొదలగు కార్యక్రమాలపై వైద్య సిబ్బందితోపాటు ఖిస్వచ్ఛంద సంస్థలుఖి కూడా అవగాహన కార్యక్రమాలను ఎక్కువగా నిర్వహించాలని కోరారు. లింగ నిర్ధారణ చేసే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లను కనిపెట్టేందుకు చేపట్టే డెకాయ్ ఆపరేషన్లు నిర్వహణకు పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ, ద్పీ రియాజ్ బేగ్, డాక్టర్ విష్ణు, డాక్టర్ శివప్రతాప్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్, సిఐ మల్లయ్య, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వినోద్, లీగల్ ఎక్స్పర్ట్ నాగేశ్వరరావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నాగేశ్వరరావు, చెన్నారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్లు బలరామరాజు, ఉష, సుగుణ, సిహెచ్ఓ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దళిత వాడల చుట్టూ అడ్డుగోడలపై విచారణ

రాజంపేట అర్బన్, మే7 ప్రభాతవార్త



విచారిస్తున్న అడిషనల్ ఎస్పి మనోజ్ రామ్నాథ్ హెడ్డే

కూచివారిపల్లి, ఊటుక్కూరు గ్రామపంచాయతీల పరిధిలోని రెండు దళిత వాడలచుట్టూ అడ్డుగోడలు నిర్మించడంపై రాజంపేట అడిషనల్ ఎస్పి మనోజ్ రామనాథ హెగ్డే బుధవారం విచారణ నిర్వహించారు. ధనాస్పల్లె దళితవాడ, డీబీఎన్ పల్లె దళితవాడలో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. స్థానిక దళితులతో మాట్లాడారు. సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి శివయ్య మాదిగ మాట్లాడుతూ అగ్రవర్ణాల వారు రెండు దళిత వాడల చుట్టూ అడ్డుగోడులు కట్టడం విచారకరమన్నారు. వెంటనే అడ్డుగోడలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇక్కడి దళితులను సామాజిక బహిష్కరణకు గురి చేశారని, అంటరానితనంతో కుల వివక్షకు పాల్పడిన అగ్రవర్ణాల వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి తమ అభివృద్ధికి, ఆత్మగౌరవానికి అడ్డుగా నిలిచిన అడ్డుగోడలను తొలగించాలని ఏ ఎస్ పి కి తెలియజేశారు. సేకరించిన నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించి వారి సూచనలు మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాజా, ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, పోలీసులు, పాల్గొన్నారు.

## టెర్రరిస్టులో టెర్రర్ పుట్టిస్తున్న భారత్.

బద్వేల్ అర్బన్ మే 7 ప్రభాతవార్త

పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ యుద్ధం ప్రారంభించింది. ఆపరేషన్ సింధూర్ పేరిట ఉగ్ర స్థావరాలపై దాడులు చేస్తున్నట్లు భారత రక్షణ శాఖ ప్రకటించింది. ఇది దేశ ప్రజలందరి విజయంగా ఏపీ యూజేడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, బ్రహ్మదేవుని యర్రం రెడ్డి, ఈగ సుబ్బారెడ్డి, వెంకటయ్య, పబ్బతి చంద్రశేఖర్ పి ఆర్ టి యు రవిశంకర్,అశోక్,శేఖర్ రెడ్డి, నరసింహ యాదవ్, ఆవుల కృష్ణ కిషోర్, వెంకటయ్య, శివప్రసాద్, చంద్ర, నరసింహారెడ్డి, శేఖర్,వి, వి, రమణ, సంజీవరెడ్డి, పూనీ పర్తి అనిల్ కుమార్ రాజు, సుబ్బరాయుడు యాదవ్, ఆడిటర్ వెంకటేష్, శివ సాయి ఈవెంట్ సాయి, నరసింహ,సంద్ర శ్రీను యాదవ్, నిమ్మకాయల శివారెడ్డి,సునీల్ కుమార్ లు పేర్కొన్నారు. ఈ ఉగ్రదాడిలో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు ఎందుకు పాకిస్థాన్లో ఎమర్జెన్సీ ప్రకటన విధించినట్లు తెలుస్తోందని ఇది పెహల్గాం మృతులకు ఘన నివాళి అని వారు పేర్కొన్నారు . ఎందుకు ప్రధానికి అన్ని పార్టీలు వారు మరియు అన్ని దేశాల వారు సహకరించడం అభినందనీయమన్నారు. అలాగే పాకిస్తాన్ లోని కోట్లి, ముజఫరాబాద్, బహవల్పూర్లో భారత ఆర్మీ దాడులు చేసిందని పాకిస్థాన్ ఆర్మీ ధ్రువీకరించింది. ఇందుకు బద్వేల్ పట్టణంలో పలువురు ఆనందిస్తూ నాలుగు రోడ్ల కూడలి లో భారీగా బాణాసంచ కాల్చి భారత్ మాతాకీ జై, భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి భారత్ మాతాకీ జై అంటూ ఇండియన్ జెండా పట్టుకుని తో నినాదాలు చేశారు.



### బ్రహ్మంగారి ఆరాధన సందర్భంగా

## 3 వేల మందికి అల్పాహారం

: అభినందించిన బీజేపీ నాయకులు



బద్వేలు అర్బన్ ,మే 7, ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని రాధాక్రిష్ణ హోటల్ యాజమాన్యం కనిశెట్టి రాధాక్రిష్ణ, మురళిక్రిష్ణ, శివకుమార్ కుటుంబ సభ్యుల సహకారం బ్రహ్మంగారి ఆరాధన మరియు వాసవిమాత జయంతిని పురస్కరించుకుని వారి హోటల్ వద్ద అల్పాహారం , అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మొదటి సారిగా 3 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వలన నెల్లూరు రోడ్డులో సందడి వాతావరణం నెలకొంది. రాధాక్రిష్ణ యాజమాన్యం సేవలను గుర్తించి బీజేపీ నాయకులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య, రామయ్య తోపాటు పలువురు వారిని సత్కరించారు. 3 వేలమందికి అల్పాహారం ,అన్నదాన కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని వారికి బ్రహ్మంగారి, వాసవిమాత అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.



## జోరున గాలి, వాన

పీలేరు మే 7 ప్రభాతవార్త:

జోరున గాలి వీస్తూ, ఉరుములు, మెరుపులతో జోరున వాన కురువడంతో బుధవారం సాయంత్రం మొదలైన వర్షం ఆగకుండా రాత్రి 7 గంటలు దాటాక కూడా కురవసాగింది. సాయంత్రం 6 గంటలకే 38 మిల్లీలీటర్ల వర్షపాతం నమోదైంది. పీలేరు పట్టణంలోని మురుగునీటి కాలువలు చెత్తా, చెదారం, వర్షపు నీటితో నిండి పొంగిపొర్లాయి. రహదారులతో పాటు ఆర్టీసీ బస్టాండు కూడా జలమయమైంది. పట్టణంలో చేపట్టిన ఆర్ఓబిల నిర్మాణం పనులలో భాగంగా అయ్యప్ప నాయుని చెరువు సప్లై ఛానల్ నిర్మాణానికి ఇరువైపులా నీరు నిండుకోవడం, అలాగే మదనపల్లి మార్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఆర్టీసీ బస్టాండు సమీపం వరకు కూడా ఈ నిర్మాణం పనులతో రోడ్లు బురదమయం అయ్యాయి. అదేవిధంగా చిత్తూరు రోడ్డులో నాలుగు రోడ్ల కూడలి నుంచి మోడల్ కాలనీ వరకు కూడా రోడ్లు బురద నిండుకున్న ఫలితంగా వాహనాలు, పాదచారుల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. బస్టాండ్ ప్రాంతంలో ప్లాట్ఫారం వరకు నీరు నిండుకోవడంతో దుకాణాల సముదాయంలోకి వర్షపు నీరు ఎక్కడ చేరుతుందోనన్న భయంతో వ్యాపారులు భయంతో గడిపారు.



## మఠం అంతా బ్రహ్మమయం

బ్రహ్మంగారిమఠం మే 7 ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన గురుపూజ మహోత్స వాలు బుధవారం బ్రహ్మంగారి దీక్షాపరులచే దీక్షా బంధనాలంకారోత్సవం మఠంలో పూర్వపుమఠాధిపతికుమారులు వెంకటాద్రి స్వామి,వీరభద్ర స్వామి, వీరంభట్లయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి, ఆధ్వర్యంలో భక్తులకు మాల విరుముడి తీయడం జరిగింది. బ్రహ్మంగారు 332 సంవత్సరాల క్రితం జీవసమాధి నిష్ట వహించిన పవిత్ర సుదినం బుధవారం రోజు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకోవడం జరిగింది. మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మఠంమేనేజర్ ఈశ్వరయ్య ఆచారిల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. కళ్యాణ మంటపం లో స్వామి వారి జీవితచరిత్ర హరికథను దత్తశర్మ చే ఏర్పాటు చేశారు. నరనంది ఉత్సవ వాహనం స్వామి వారి భక్తుల కనుల విందుగా దర్శనం ఇచ్చారు.అలాగే దర్శనానికి వెళ్లే భక్తులకు మజ్జిగ పానకం మంచి నీటి సదుపాయాలు భక్తులు కల్పించారు. భక్తుల కోసం ఆధ్యాత్మిక చింతనలతో కూడిన భజనలు, హరికథ కాలక్షేపం ఏర్పాటు చేశారు. ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి భక్తులకు సేవలందించారు. రూరల్ సి.ఐ. శివశంకర్ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ పోలీస్ సిబ్బంది ద్వారా ప్రత్యేక బందోబస్తు చేపట్టారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో భక్తులకు సేవ చేయడంలో నిమగ్న మయ్యారు. అడుగడుగునా కుల మతాలకు అతీతంగా అన్నదాన సత్రాలు భక్తులకు అందుబాటులో ఉంచారు. బద్వేల్, మైదుకూరు గిద్దలూరు డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులను బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాల్లో ప్రత్యేకంగా నడిపారు. మఠం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ పర్యవేక్షణలో గతంలో కంటే భిన్నంగా విద్యుత్ దీపాలంకరణలతో శోభాయమానంగా మఠం సంచరించుకుంది. దూర ప్రాంతాల నుండి భక్తులు ఎండలు సైతం ఆరాధన ఉత్సవాల్లో భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు. రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు భక్తులకు సేవలు అందించారు.










## పాత కక్షలతో వ్యక్తిపై దాడి

ముద్దనూరు, మే 07, ప్రభాతవార్త:



మండలంలోని ధర్మల్ ముద్దనూరు రహదారి లోని కొసినేపల్లె గ్రామం రైల్వే గేట్ సమీపంలో మంగళవారం రాత్రి కొసినేపల్లె గ్రామానికి చెందిన తక్కలపల్లి నరసింహనాయుడు, చరవాణిలో మాట్లా డుతుండగా, అదే గ్రామానికి చెందిన పెద్ద పూతుల ప్రసాదు పాత కక్షలు మనసులో పెట్టుకొని, ఉద్దేశ పూర్వకంగా దాడి చేయడంతో తలకు తీవ్ర గాయం అయిందని బాధితుడు తెలిపారు. ఈ ఘటనపై బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఏ ఎస్ఐ అరుణాచలం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులు పరిశీలించిన డ్వామా పీడీ

కలికిరి, మే 7, ప్రభాతవార్త:

మండలంలోని గుండ్లూరు, మునోళ్లపల్లె పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను అన్నమయ్య జిల్లా డ్వామా పీడీ వెంకటరత్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూలీలకు సంబంధించి మస్టర్లను, హాజరుపట్టికను పరిశీలించారు. గ్రామాలలో పనులు లేవని రైతులు, కార్మికులు బయటి ప్రదేశాలకు వలస వెళ్లకుండా గ్రామాల్లోనే పనులు కల్పించి ఆదుకోవాలన్నది ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులు, కూలీలు ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కూలీల వేతనం కూడా పెంచడం జరిగిందన్నారు. గ్రామాల్లో రైతులు, కూలీలు పనులు అడిగిన వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని పీడీ తెలిపారు. మండలంలో అధిక సంఖ్యలో పనులు రైతులు, కూలీలు చేస్తూ సద్వినియోగం చేసుకోవడంపై పీడీ ఉపాధి హామీ అధికారుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

బద్వేలు, మే 7, ప్రభాతవార్త

ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ సర్వీస్ అండ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరి క్రిష్ణ ఆధ్వర్యంలో బుధవారం బద్వేల్ మండలంలో గ్రామ రెవెన్యూ సహాయకుల నూతన కార్యవర్గ ఏర్పాటు చేయడమైనది. బద్వేల్ మండలం నూతన అధ్యక్షుడిగా రాగే గురయ్యా యాదవ్, ఉపాధ్యక్షురాలుగా చిట్టి నాగరాణి, ప్రధాన కార్యదర్శిగా మేడేపల్లి రాజేష్ కుమార్, ట్రెజరర్గా మున్మనబోయిన వెంకటనారాయణ, గూడూరు గుర్రప్ప, కమిటీ సభ్యులుగా మద్దెల సుబ్బయ్య, బత్తిన వెంకటరమణ, తంబకూరి ప్రియాంక, జెర్రి పోతు లావణ్య , అక్కిదాసరి సంపత్ కుమార్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా ఆనంగి వెంకటసుబ్బయ్య యాదవ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు

జమ్ములమడుగు, మే 7, ప్రభాతవార్త:



మున్సిపల్ కమిషనర్ కు సీఐటీయూ మున్సిపల్ నాయకులు బుధవారం సమ్మె నోటీసుకు సంబంధించి పత్రాన్ని అందజేశారు. అనంతరం సీఐటీయూ కార్యదర్శి దాసరి విజయ్, మున్సిపల్ యూనియన్ నాయకులు ఎస్.శేఖర్, బి.నాగన్నలు మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్‌లు రద్దు చేయాలన్నారు. మే 20న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అంతా పాల్గొని వారి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో స్వాతంత్ర్యం రాక పూర్వమే బ్రిటీష్ కాలం నుంచి ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926, వర్కమెన్ కంపెనీ యాక్ట్ 1923, వేతనాల చెల్లింపు చట్టం 1935తో సహా కనీస వేతనాల చట్టం, 1948 బోనస్, గ్రాడ్యుటీ, పీఎఫ్, ఈఎస్ఐ వంటి 29 చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 4 లేబర్ కోర్సుగా మార్చేసింది. లేబర్ కోడ్స్ రద్దుతో పాటు మన రాష్ట్రంలో ఆప్కాస్‌ను రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు, మున్సిపల్ కార్మికుల భవిష్యత్తును అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. డిమాండ్స్, లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థలకు రిజర్వేషన్లు కల్పించాలి. ఆప్కాస్ ద్వారా రిటైర్‌మెంట్ చేసిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. వయోపరిమితి 62 ఏళ్లకు పెంచి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ గ్రాడ్యుటీ చెల్లించాలన్నారు. గత 17 రోజులు సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలన్నారు. 12వ పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మైకేల్, బాలు, పుల్లయ్య, ప్రభావతమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు పాలకొండ్రాయుడు



రాయచోటి మే 7 ప్రభాతవార్త

ప్రజానాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం పాలకొండ్రాయుడు పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుమారులు సుగవాసి బాల సుబ్రమణ్యం, సుగవాసి ప్రసాద్ బాబులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పాలకొండ్రాయుడు రాజకీయ జీవితంలో ప్రత్యేక ముద్ర వేసుకున్నారన్నారు. నాలుగు పర్యాయాలు ఎం ఎల్ ఏ గా ,ఒక పర్యాయం ఎంపీగా పని చేసిన పాలకొండ్రాయుడు మృతి నియోజక వర్గానికి తీరనిలోటన్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సు కే పాటుపడ్డారని, ప్రజల హృదయాలలో శాశ్వితంగా నిలిచారన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, మే 7, ప్రభాతవార్త:




ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డా.సి.యామిని, సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు అసంఘటిత కార్మికులకు అవగాహన కార్యక్రమాల సందర్భంగా న్యాయ సేవాసదన్ నందు జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నగరంలోని రవీంద్రనగర్, రైల్వేస్టేషన్ ఆటో స్టాండు నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టపరమైన సహాయం, ఆస్తి వివాదాలు, బాల కార్మికులకు, ఉద్యోగి-యజమాని సమస్యలు, ఈ-శ్రమ కార్డుల పట్ల అవగాహన పెంచుకోవాలి. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి శ్రీనివాసులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది రవితేజ, ప్రవీణ్‌కుమార్, పారా లీగల్ వాలంటరీ ఈశ్వరమ్మ, అసంఘటిత కార్మికులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వరిగడ్డి దగ్ధం..

సుండుపల్లె, మే 07, ప్రభాతవార్త :

వరిగడ్డి లోడ్ తో దుద్యాలకు వెళ్తున్న ట్రాక్టర్ కు విద్యుత్ తీగలు తగులుకొని నిప్పు అంటుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది . వివరాల్లోకి వెళ్తే.. సుండుపల్లె నుండి దుద్యాలకు వరిగడ్డి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ సుండుపల్లె టౌన్ లో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు తగులుకొని మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కు, వ్యక్తులకు ఎటువంటి అపాయం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## వర్మీకంపోస్టు యార్డు పరిశీలన

పెండ్లిమర్రి, మే 7, ప్రభాతవార్త:



మండలంలోని పెండ్లిమర్రి పంచాయతీలో పంచాయతీ డివిజనల్ అధికారి విజయభాస్కర్, రీసోర్స్ పర్సన్ రాఘవ పర్యటించి గ్రామంలోని ఎస్‌డబ్ల్యూ పీసీ షెడ్డును పరిశీలించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించి వాటిని వేరు చేసి వర్మీ తయారవుతున్న తొట్లలో వేయించారు. అలాగే వానపాములను పరిశీలించారు. గ్రామంలో తడి పొడి చెత్తను ప్రతి రోజు తప్పకుండా హరిత రాయబారులతో ప్రతి ఇంటి నుంచి తెచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం వవారు ఐవీఆర్ఎస్ ద్వారా గ్రామంలో కొంత మందికి ఫోన్ చేసి తెలియపరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి లక్ష్మీపతి, హరిత రాయబారులు పాల్గొన్నారు.

## మెరుగైన ఫలితాలు సాధించడం హర్షనీయం

పులివెందుల,మే7, ప్రభాత వార్త :

పదోతరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో పులివెందులకు చెందిన ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన హాస్టల్ వార్డెన్ నాగేశ్వరమ్మ కృషి అభినందనీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామి,కమీషనర్ లావణ్య లు పేర్కొన్నారు. బుధవారం అమరావతిలోని తుమ్మలపల్లె కళా క్షేత్రంలో పదోతరగతిలో జిల్లాలోనే మంచి మార్కులు సాధించిన ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం విద్యార్థినైనా ఎ. శ్రీబిందు లతను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామి, కమీషనర్ లావణ్య లు ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాన్ని, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అనేక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతిలో అందరూ గర్వించ దగ్గటట్లు ఫలితాలు పులివెందుల ఎస్సీ హాస్టల్ విద్యార్థులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకాలతో పాటు అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతమ్మ, ఎఎస్ డబ్ల్యూ రామాంజనేయులు, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరమ్మలను మంత్రి, కమీషనర్ అభినందించారు.

## ఆపరేషన్ సిందూర్‌కు ఎమ్మెల్సీ మద్దతు

పులివెందుల,మే 7,ప్రభాత వార్త:

భారత సాయుధ బలగాలు కొనసాగిస్తున్న ఆపరేషన్ సింధూర్ కి పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుడు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తన మద్దతును ప్రకటించారు. బుధవారం ఆయన ఒక మీడియా ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఒకే)లోని ఉగ్రవాద కేంద్రాలపై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు దేశ ప్రజలందరినీ గర్వపడేలా చేశాయని పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా సంఘీభావంగా, ఐక్యంగా నిలబడాలని కోరారు."ఒక భారతీయ పౌరుడిగా, నేను ముందుగా మన సాయుధ దళాలకు బలంగా అండగా నిలుస్తున్నాను. ఉగ్రవాద నిర్మూలన కోసం భారత సైన్యం చేపట్టిన ఈ ధైర్యవంతమైన చర్య దేశ భద్రతకు నిదర్శనం అన్నారు. ఈ దాడులు మన సైన్యం సామర్థం, ధైర్యాన్ని ప్రపంచానికి స్పష్టంగా చాటాయి.తాజా పరిణామాల నేపథ్యంలో ప్రజలెవరూ భయభ్రాంతులకు గురికాకుండా, అప్రమత్తంగా ఉండాలని శాసనమండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఏవైనా అనుమానాస్పద విషయాలు కనిపిస్తే వెంటనే పోలీసు విభాగానికి సమాచారం అందించాలని సూచించారు.

## మంగళగిరిలో ముదివేడు నిర్వాసితులు నిరసనలు

### భూ పరిహారం కోసం సిసిఎల్ఏ వద్ద ధర్నా

మదనపల్లె, మే 7 ప్రభాతవార్త :



నిరసన తెలుపుతున్న దృశ్యం

మంగళగిరిలో ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు భూ పరిహారం కోసం నిరసనలు వ్యక్తం చేశారు. బుధవారం మంగళగిరి లోని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్యజిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిసిఎల్ఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ అడిషనల్ కమీషనర్ ఎల్.ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముదివేడు రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే జూన్ 12నుంచి ప్రత్యక్ష కార్యాచరణకు వెలుతామని, నిరవధిక దీక్ష చేస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వం రైతుల నుంచి రిజర్వాయర్ కోసం భూములు తీసుకొని పరిహారం చెల్లించలేదన్నారు. ఎన్నికల ముందుకూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పరిహారంచెల్లించాలన్నారు. ఎకరాకు రూ.12లక్షలు నష్టపరిహారం ఇస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ప్రభుత్వం నష్టపోయిన వారికి చెల్లించాలన్నారు. రిజర్వాయర్ పనులు చేపట్టి నాలుగేళ్ళు అవుతున్నా ఇంతవరకు పరిహారం ఇవ్వలేదన్నారు. అన్నమయ్య జిల్లా సిపిఎం కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం బలవంతంగా భూములు లాక్కోవడం జరిగిందని పరిహారం మాత్రం ఇంతవరకు ఇవ్వలేదని తెలిపారు. 300మంది రైతులకు పరిహారం ఇవ్వాల్సి ఉందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పరిహారం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘ నాయకులు రాజేష్, శ్రీనివాసులు, లక్ష్మిదేవి, కుమారి, ప్రసాద్, ఆర్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ముజీబ్‌హుస్సేన్ కుటుంబీకులను పరామర్శించిన మాజీ సిఎం

మదనపల్లె, మే 7 ప్రభాతవార్త :



మదనపల్లె మున్సిపల్ మాజీ ఛైర్మెన్ ముజీబ్‌హుస్సేన్ నాలుగు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ముజీబ్‌హుస్సేన్ స్వగృహానికి వెళ్ళి ఆయన కుటుంబీకులను పరామర్శించారు. ఆయన మృతికి గల కారణాలు కుటుంబీకులను అడిగి తెలుసుకొన్నారు. రాజకీయంగా ముజీబ్‌హుస్సేన్‌కు తనకున్న అనుబంధాన్ని సహచరులకు తెలిపారు. ముజీబ్‌హుస్సేన్ రాజకీయాల్లో ముక్కుసూటిగా ఉండేవారని తెలిపారు. ఆయన మృతి పలువురికి తీరని లోటు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. మాజీ సిఎం వెంట బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్, ఆకుల క్రిష్ణమూర్తి, బర్నేపల్లి రవికుమార్, భువనేశ్వర్ సత్యకుమార్, పూలనాగరాజు, బండి ఆనంద్, భగవాన్‌లు పాల్గొన్నారు.

## 20న మున్సిపల్ కార్మికులు సమ్మె నోటీసు

మదనపల్లె, మే 7 ప్రభాతవార్త :

కార్మిక సమస్యలపై మే 20న మున్సిపల్ కార్మికులు సమ్మె నోటీసు ప్రకటించినట్లు ఏఐటియుజి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వర్రి సురేష్‌కుమార్‌లు తెలిపారు. సమ్మె నోటీసుకు సంబంధించి మున్సిపల్ కమీషనర్‌కు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.35వేలుకు పెంచాలని, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కార్మిక చట్టాలను కొనసాగించాలని, 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఆప్కాస్ రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి తోపు క్రిష్ణప్ప, శివ, వెంకటేష్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

మదనపల్లె, మే 7 ప్రభాతవార్త :



కరపత్రాలను అవిష్కరిస్తున్న దృశ్యం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని అనిబిసెంట్ ప్రెస్‌క్లబ్ నందు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 17నుంచి 26వరకు ఈ శిక్షణాతరగతులు జరుగుతాయన్నారు. ఈ శిక్షణా తరగతులకు రాష్ట్ర నలుమూలల నుంచి 300మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షలు నరసింహ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు రాష్ట్ర నాయకత్వం మదనపల్లెకు అవకాశం ఇచ్చినందుకు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ, ఉపాధ్యక్షులు మదన్‌మోహన్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జయబాబు,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక, సాంకేతిక రంగాల్లో పరిశోదనలు అవసరం

కురబలకోట, మే 7 ప్రభాతవార్త :



హెచ్ఓడిలు, అధ్యాపకులతో శాస్త్రవేత్తలు

ఆధునిక, సాంకేతిక రంగాల్లో పరిశోదనలు అవసరమని బెంగుళూరుకు చెందిన డిఆర్‌డిఓ శాస్త్రవేత్త డాక్టర్ టి.రామ్‌ప్రభు అన్నారు. బుధవారం అంగళ్ళు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ధన సమాయ పథకాలు మరియు ప్రముఖ పరిశోదన రంగాలు అనే అంశంపై ఆయన గెస్ట్ లెక్చరర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పరిశోదన సంస్థలు అందిస్తున్న నిధులు, పథకాల గురించి వివరించారు. అంతేకాకుండా ఆదునిక, సాంకేతిక రంగాల్లో ప్రధాన పరిశోదనలు అవసరమని తెలిపారు. అధ్యాపకులు తమ నైపుణ్యాలు పెంచుకొని పరిశోదన దిశగా మలుచుకోవచ్చునని తెలిపారు. వైద్య, రక్షణ,ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల గురించి కీలక అవకాశాలపై పలు సూచనలను చేశారు. అధ్యాపకులు, పరిశోదనలకు సంబంధించి గ్రాంట్లు ఏ విధంగా పొందాలో అనుసంధాన సంస్థలతో ఎలా పనిచేయాలో సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పాలకొండరాయుడుకు ఉమ్మడి కడపజిల్లాలో చెరగని ముద్ర

కురబలకోట, మే 7 ప్రభాతవార్త :



ఉమ్మడి కడపజిల్లా రాజకీయాల్లో చెరగని ముద్రవేసిన ప్రజానాయకులు రాయచోటి మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపి సుగవాసి పాలకొండరాయుడేనని టిడిపి నాయకులు అన్నారు. బుధవారం రాయచోటిలో ఆయన పార్థీవదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆ పార్టీ నాయకులు రాజంపేట బిసిసెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు, పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకోవాలి

### రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతాప్ రాజు

రాజంపేట అర్బన్, మే7 ప్రభాతవార్త



తెల్ల దొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి,సింహ స్వప్నంగా మారి, గిరిజనుల్లో తరగని చైతన్య స్ఫూర్తి నింపి ఆదివాసులను ఏకతాటిపైకి తెచ్చి పరాయి పాలన పై పోరుబాట నడిపిన మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజును ఆద ర్శంగా తీసుకోవాలని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు పిలుపునిచ్చారు. బుధవారం సీతారామరాజు వర్ధంతి వేడుకలను రాజంపేటలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రాజు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులు మన్యంలోని గిరిజనులు పెట్టే చిత్ర హింసను చూసి చలించిపోయిన సీతారామరాజు స్వాతంత్రం పోరులో భాగస్వాములయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్ ,రాజంపేట పార్లమెంటరీ జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, రాజంపేట పట్టణ పార్టీ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ కౌన్సిలర్లు గుగ్గిళ్ళ చంద్రమోళి, మనుబోలు వెంకటేశు, రమణ రాజు , గొట్టిముక్కల పెంచలరావు ,మందపల్లి శ్రీనివాసులు, చేరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిమఠం ఇన్చార్జి తహసిల్దార్

బ్రహ్మంగారిమఠం మే 7 ప్రభాతవార్త

బ్రహ్మంగారిమఠం మండలం ఇన్చార్జి తహశీల్దార్ గా వేల్పుల రాజ నరసింహ నరేంద్ర బాధ్యతలు చేపట్టారు. బ్రహ్మంగారి మఠం తాహశీల్దారదామోదర్ రెడ్డి సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో మైదుకూరు తాహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న రాజనర్సింహ నరేంద్రాను ఆయన కు ఇన్చార్జిగా జిల్లా అధికారులు బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురు పూజ మహోత్సవాల బాధ్యత కూడా కల్పించారన్నారు. అనంతరం జరుగుతున్న ఉత్సవాలు సిబ్బందితో కలిసి ఏర్పాట్లను పరిరక్షించారు. అనంతరం ఆఫీసులో వారి సిబ్బందితో కలిసి సమావేశాన్ని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ తాహశీల్దార్, జాన్సన్, రీ సర్వే డిప్యూటీ తాహశీల్దార్, సాంబ శివారెడ్డి ,వీఆర్వోలు, సర్వేర్లు ,వీఆర్ఏలు పాల్గొన్నారు.

## భవిష్యత్తు మెకానికల్ ఇంజనీరింగ్‌దే

కురబలకోట, మే 7 ప్రభాతవార్త :



మెకానికల్ ఇంజనీరింగ్ ఎవర్గ్రీన్ అని కోర్‌జాబ్స్ చేసేవారికి కెరియర్ గ్రోత్ బాగుంటుందని బెంగుళూరుకు చెందిన డిఆర్‌డిఓ శాస్త్రవేత్త డాక్టర్ రామ్‌ప్రభు అన్నారు. బుధవారం మిట్స్ కళాశాలలో జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం మేకోనన్స్ 2కె-25ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ రామ్‌ప్రభు మాట్లాడుతూ డిపెన్స్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంటు ఆర్గనైజేషన్ మెకానికల్ ఇంజనీర్లకు అపారమైన అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన ప్రముఖ పరిశోదన సంస్థగా దేశ రక్షణ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. డిఆర్‌డిఓలో మెకానికల్ ఇంజనీర్లు, సైంటిస్టు-బి ఉద్యోగాలు, జూనియర్, ఇంటర్నషిప్‌లు, ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు, టెక్నికల్ పోస్టులు, డైరెక్టు రిక్యూట్‌మెంటు వంటి అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. డిఆర్‌డిఓలో ఉద్యోగ అవకాశాలకోసం డిఆర్‌డిఓ అధికారి వెబ్‌సైట్‌ను చూసుకోవచ్చునన్నారు. ఈ సింపోజియంకు దేశ నలుమూలల నుంచి 200మంది విద్యార్థులు టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్స్,క్విజ్, ఆటోక్యాడర్ డ్రైవింగ్ ఈవెంట్‌ల్లో పాల్గొన్నారని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించినందుకు కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరిని అభినందించారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యం

వేంపల్లె :07మే (ప్రభాత వార్త)



విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్న, పెద్దల పట్ల వినయ విధేయత చూపాలన్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని వేంపల్లె మండల విద్యా శాఖ అధికారులు బేబి, స్టాలిన్ ఐజాక్ లు వెల్లడించారు. ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలోని రామిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రుద్ర.గంగా జస్వంత్ రెడ్డి 592 మార్కులతో టాపర్ గా నిలిచాడు. టాప్ టెన్ విద్యారత్నాల్లో ఐదో స్థానం సంపాదించి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ అశోక్ కుమార్, విద్యాశాఖాధికారి షంషుద్దీన్ ల చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా స్థానిక ఎంఇఓలు బేబి, స్టాలిన్ ఐజాక్ లు ఆ విద్యార్థిని అభినందించారు. అలాగే హెచ్ ఎం నాగ ఆంజనేయులను కృతజ్ఞత తెలిపి, అభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరచి మండలానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఎదైనా సాధించగలమని, ఆ విద్యార్థి ప్రతిభే అందుకు నిదర్శనం అన్నారు. చదువులతో తమ భవిష్యత్‌ని మైరుగ్గా రూపొందించవచ్చని, తమ తల్లిదండ్రుల కళలను సాకారం చేసేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నియామకానికి ఆమోదం పట్ల కృతజ్ఞతలు

వేంపల్లి:07మే:(ప్రభాత వార్త)



రాష్ట్రము లోని దేవాలయాలలో వైదిక సిబ్బంది నియామకానికి ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నట్లు బ్రాహ్మణ చైతన్య వేదిక నాయకులు రఘునాథ్ రావు ప్రసాదరావు లు ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ శాఖ లో ఉద్యోగాల భర్తీకి ఆమోదం ఇవ్వడం హర్షనీయమని అన్నారు. గత 5సంవత్సరాలనుండి నియామకాలు లేక దేవదాయ శాఖ లో పర్యవేక్షణ లేకుండా పోయిందని దీనివల్ల అవినీతి పెరిగిందని అన్నారు. వైదిక సిబ్బంది కొరతతో రెగ్యులర్ పూజలు చాలా చోట్ల అరకొరగా జరుగుతున్నాయని ఇప్పుడు సిబ్బంది నియమిస్తే సమస్యలు తీరుతాయాని భక్తులు కు ఇబ్బందులు ఉండవని అన్నారు. 16 ప్రముఖ ఆలయాలలో నిత్యాన్నదానం పథకం అమలు చేయాలని ఆదేశించడం హర్షనీయమని పేర్కొన్నారు. దేవాలయాల అభివృద్ధి కి ప్రభుత్వం చర్యలు ప్రారంబిం చడం శుభ సూచకమని అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి తో పాటు దేవాలయాలు అభివృద్ధి చెందాలని రాష్ట్రము టూరిజం కేంద్రంగా మారితే రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని వారు తెలిపారు

## పంచాయతీని ముట్టడించిన మహిళాలు



వేంపల్లె: మే 07 (ప్రభాత వార్త):

స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న ప్రజలకు త్రాగునీరు సరఫరా కాకపోవడంతో అ కాలనీకి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శి బయటికి రావాలంటూ రాజీవ్ నగర్ మహిళాలు నినాదాలు చేశారు. గత 4 నెలలుగా రాజీవ్ నగర్ కాలనీలో ప్రజలకు తాగునీరు సరఫరా కావడం లేదని మహిళలు వాపోయారు. కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలందరూ కూలీ నాలి చేసుకొని జీవనం సాగిస్తున్నామని అలాంటి ప్రజలకు నీటీ సరఫరాలో సిబ్బంది నిర్లక్ష్యం వహించడం జరగడంతో నీటి కోసం డబ్బులు ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకొంటామని ఉత్తిత్తి ప్రకటనలు చేస్తున్నారని మహిళాలు అధికారులపై మండిపడ్డారు. తాగునీరు సరఫరా కాక పోవడంతో ఎన్నోసార్లు సిబ్బందికి మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని మహిళలు చెప్పారు. తాగునీరు కోసం పనులు కూడ విడిచి పెట్టి ఇంటి వద్దే ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. మంచి నీటి కుళాయిలకు తాగునీరు రాకపోవడంతో చిన్న పిల్లలు ఉన్న కుటుంబాలు చాలా అవస్థలు పడుతున్నారని చెప్పారు. రాజీవ్ నగర్ కాలనీలో చేతి బోర్లు కూడ లేవని దీంతో కుళాయిలకు వచ్చే నీటి కోసమే ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. రాజీవ్ నగర్ లో కొన్ని ప్రాంతాలకు మాత్రమే నీరు సరఫరా అవుతున్నదని కొన్ని ప్రాంతాలకు నీరు రావడం లేదని తెలిపారు. తాగునీరు సరఫరా చేసేంత వరకు ఇక్కడి నుండి కదలమని మహిళా మొండికి జరిగింది. అలాగే నీటి సరఫరా చేసే సిబ్బందిని కూడ మహిళాలు నీలదీశారు. దీంతో పంచాయతీ కార్యాలయంలో ఉన్న పులివెందుల డిఎల్ పిఓ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డిలు బయటికి వచ్చి తాగునీటి సమస్యను తొందరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఖాళీ బిందెలతో వచ్చిన మహిళలు వెనుదిరిగారు.

## పాక్ ఉగ్రవాదులకు దీపావళి శుభాకాంక్షలు

వేంపల్లి: మే 07 (ప్రభాత వార్త):

ఆపరేషన్ సిందూర్ పై పూర్తి హర్షం వ్యక్తం చేసిన పులివెందుల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త డాక్టర్ హరీష్. పాకిస్తాన్ కి దీపావళి కొంచం త్వరగా వచ్చిందని ఏద్దేవా చేసారు, బారత్ తొ ఇంకో సారి పెట్టుకుంటే భయం పుట్టాలని తెలిపారు, అమాయకులైన యాత్రికులను బలితీసుకోవడమే కాకుండా మోడీ కి హెచ్చరికలు చేయడం వలన యావత్ భారత్ సోఖసంద్రం తొ రోడ్లపైకి వచ్చింది, కానీ బారత్ విలువలతో కూడిన దేశం అని కేవలం 9 ఉగ్రవాదుల స్థావరాల పైన మాత్రమే దాడి జరిపిందని, పాక్ ప్రజల ఒక్కరి పై కూడా దాడి జరపలేదని, భారత్ పాకిస్థాన్ లో ఉన్న అన్ని ఉగ్రవాద సంస్థలను నాశనం చేస్తుందని, జనసేన అధినేత పవన్కళ్యాణ్ కూడా దేశం జోలికి వస్తే అంతా కలిసి వస్తాం అని చాల సార్లు తెలిపారు అని, మేరా భారత్ మహాన్ అని తెలిపారు.

## పాస్‌పోర్టు పోయినది

ముద్రగడ మల్లిక భర్త: ముద్రగడ చిన్న రెడ్డయ్యడోర్ నెంబర్ 2/85, ముని రెడ్డిగారిపల్లి, (విలేజ్) కాకులవరం, (గ్రామం), లక్కిరెడ్డిపల్లి మండలం అన్నమయ్య జిల్లా 516257 నా పాస్ పోర్ట్ నెంబర్ : T 3257439 గల పాస్ పోర్ట్ పోయినది దొరికినచో ఈ కింది నెంబర్ కు గాని పైన అడ్రస్ కు గానీ తెలుపగలరు ఫోన్ నెంబర్ ; 7981423838

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**Municipal Administration Department**
**BADVEL MUNICIPALITY**

| Sl.No. | e-Procurement Notice | Name of Grant | Number of Works | Estimate Contract Value (In Lakhs) |
|---|---|---|---|---|
| 1 | 24 to 27/2025-26/E1 | Town Planning Fund | 04 | 15.61 |
| TOTAL | | | 04 | 15.61 |

Bid document download Start Date & time 09.05.2025 05.00 PM
Bid document download End Date & time 23.05.2025 05.00 PM
Bid submission closing Date & time 23.05.2025 05.30 PM
Contact : Further details can be seen @e-procurement market place at https://www.tender.apeprocurement.gov.in
Contact : Deputy Executive Engineer (8179611207), Commissioner (9959555838)

Commissioner
Badvel Muncipality

## కువైట్‌లో సుగవాసికి ఘన నివాళులు



పాలకొండరాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎన్ఆర్ఐలు

రాజంపేట అర్బన్, మే7 (ప్రభాతవార్త): రాజంపేట మాజీ ఎంపీ ,రాయచోటి మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతికి కువైట్లో ఆయన అభిమానులు, తెలుగుదేశం పార్టీ పార్టీ నాయకులు, రాయచోటి, సుండుపల్లె పరిసర ప్రాంతాలకు చెందినవారు పాలకొండ్రాయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుగవాసి యువసేన కంచన రెడ్డిశేఖర్ మాట్లాడుతూ బలిజ సామాజిక వర్గంలోనే రాయల సీమ సింహంలా లోబడే పెద్దాయన మృతి బాధాకరమన్నారు. రాయచోటి అసెంబ్లీ, రాజంపేట పార్ల మెంట్ పరిధి లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు.ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ యువత పనిచేయాలని కోరారు. కువైట్లో (హవల్లీ ప్రాంతం)ఏర్పాటు చేసిన ఘన నివాళి కార్యక్రమంలో కంచన రెడ్డిశేఖర్,సహదేవా, నాగేష్, సాయిబాబా, బలిజపల్లి సేవ సంఘం అధ్యక్షులు రాజా,కొండమర్రి శ్రీ హరి నాయుడు,గోళ్ల గురుమూర్తి నాయుడు, నాగరాజ, మల్లికార్జున, బలరాం, మధుసూదన్,సైద్ వసి, సుబ్బ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి శుద్ధి కేంద్రం వితరణ

తొండూరు మే 7 (ప్రభాతవార్త): ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర వసతి గృహమునకు తుషారికా సిన్హా 50,000 రూపాయల విలువ గల త్రాగు నీటిశుద్ధి కేంద్రము వితరణగా అందించి వారి దాతృత్వాన్ని చాటుకొన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారి యం. భరత్ కుమార్ రెడ్డి వసతిగృహము సందర్శించిన సమయంలో విద్యార్థులు త్రాగు నీటి సమస్యతో ఇబ్బందులు ఉన్నాయని గుర్తించి విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సమాజ సేవ చేయాలన్న తలపుతో ఉన్న తుషారికా సిన్హా ద్వారా త్రాగు నీటిశుద్ధి కేంద్రము వితరణగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు పులివెందుల డివిజన్ సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆర్.నాగేంద్ర రాజు, వసతిగృహ సంక్షేమ అధికారి యస్.ఉమర్ ఫరూక్, వసతి గృహ సిబ్బందిపాల్గొన్నారు.



## అల్లూరికి బిజెపి పుష్పాంజలి



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త) మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి బుధవారం రాజంపేటలో బిజెపి నేతలు పుష్పాంజలితో నివాళి అర్పించారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా రాజంపేటలోని ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన తరువాత. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా బిజెపి ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ సాయుధ పోరాటయోధుడు, మన్యం విప్లవ వీరుడు, స్వతంత్ర సమరయోధులు పరాయి పాలనను అడుగడుగునా ధిక్కరించి భారతీయులు ఎవరికీ బానిసలు కారని గర్జించిన తెలుగు కిశోరమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పి కృష్ణ యాదవ్, బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి పాపయ్య, పట్టణ అధ్యక్షులు వివి రమణ, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి, పట్టణ కార్యదర్శి ఎన్ గిరీష్, బిజెపి నాయకులు తోట నగేష్, తోట రామయ్య, గణేష్, అదృష్ట దీవుడు తదితరులు పాల్గొన్నారు.

## పంచామృతాభిషేకంలో పాల్గొన్న హరితమ్మ

రాయచోటి మే 7 ప్రభాతవార్త: మండలంలోని, దేవగుడి పల్లి గ్రామం.. కొండముల మల్లూరు మార్గమధ్యలో వెలిసిన కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన స్వామివారి పంచామృతాభిషేకం కార్యక్రమంలో బుధవారం గ్రామస్థుల పిలుపుమేరకు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్మ రెడ్డి భార్య హరితమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇచ్చిన తీర్థప్రసాదాలను అందుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనాలు వడ్డించారు.



## ఆపరేషన్ సింధూర్‌పై స్పందించిన మండల అధ్యక్షులు

తొండూరు మే 7 (ప్రభాతవార్త): స్థానిక తొండూరు మండలం మదూరు గ్రామం తన స్వగృహమునందున మిద్దె మురళి మాట్లాడుతూ భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ను స్వాగతిస్తున్నాను. పహల్గామ్‌లో సామాన్య ప్రజల పైన ఉగ్రవాదులు చేసిన దాడికి. పుల్వామా దాడికి ప్రతి కార్య చర్యగా పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాల పైన భారత సైన్యం చేసిన దాడిని అభినందిస్తున్నాను. ఇలాంటి సమయంలో పార్టీలకు అతీతంగా మన ఐక్యతను చాటాల్సిన అవసరం ఉంది భారత సైన్యానికి మనమంతా అండగా నిలబడాలి అని అన్నారు.

## మదనపల్లి డివైఈవోగా లోకేశ్వర్ రెడ్డి

మదనపల్లి క్రైమ్ మే 7 ప్రభాతవార్త. మదనపల్లి డివైఈవోగా వై లోకేశ్వర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డివైఈవోగా ఉన్న కుమార్ తిరుపతి ఇంచార్జ్ డిఈఓగా వెళ్లడంతో పీలేరు ఎంఈఓగా ఉన్న లోకేశ్వర్ రెడ్డిని మదనపల్లి ఇంచార్జ్ డివైఈవోగా నియమిస్తూ ఎడ్యుకేషన్ కమిషనర్ ఉత్తరవులు జారీ చేశారు. దీంతో లోకేశ్వర్ రెడ్డి బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమస్యలను కూడా పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం డివైఇఓ బాధ్యతలు స్వీకరించిన లోకేశ్వర్ రెడ్డిని ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన్, ఇతర సంఘ నాయకులు అభినందించారు.



## దువ్వూరులో ఒక మోస్తారు వర్షం

దువ్వూరు, మే 07, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దువ్వూరులోనూ చుట్టుప్రక్కల గ్రామాల్లోనూ మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దువ్వూరు మండలలో 23మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వేసవి కాలంలో ఎండలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఒక మోస్తారు వర్షం కురవడంతో కొద్దిమేర ఉపశమనం లభించింది. ఈ వర్షంతో అక్కడక్కడ రైతులు సాగు చేసిన నువ్వు, కొర్ర పంటలు ఒక మోస్తారుగా దెబ్బతిన్నాయి. రాత్రి ముందుగా ఈదురు గాలులు వీచడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. తర్వాత వర్షం రావడంతో ఉపశమనం కలిగింది.

## వాల్మీకి సంఘం కమిటీ అధ్యక్షుడిగా సుధాకర్

మదనపల్లి క్రైమ్ మే 7 ప్రభాతవార్త. అన్నమయ్య జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షుడిగా దేవపట్ల సుధాకర్ల ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరికృష్ణ తెలిపారు. బుధవారం హరికృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నరాయప్ప ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యక్షుడిగా విజయకుమార్, ప్రధాన కార్యదర్శిగా యనమల నవీన్‌లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. నూతన కమిటీ సభ్యులు వాల్మీకుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మిద్దింటి రవికిరణ్, రాగి మేకల పల్లి శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి బొగ్గిటి కృష్ణ మూర్తి, నిమ్మలపల్లి హరి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు

ఎడ్యుకేషన్ మే 7 ప్రభాతవార్త. నెత్తురు మండే విద్యార్థి యువతకు ఆరాధ్యుడు బ్రిటీషు పరాయి పాలకులకు ఎదురొడ్డి నిలిచిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న అన్నారు. బుధవారం నాడు పిడిఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రిటీష్ సామ్రాజ్యవాద పాలకులకు వెన్నులో వణుకు పుట్టించిన పోరాట విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ ఉమ్మడి జిల్లా నాయకుడు సమీవుల్లా,పిడియస్ యు నగర నాయకులు మనోజ్,మహేష్, జగదీశ్వర్ రెడ్డి, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీల సంఖ్య పెంచకపోతే కఠినంగా వ్యవహరిస్తాం

తంబళ్లపల్లె మే 7 ప్రభాతవార్త : మండలంలో ఉపాధి హామీ కరువు పనులకు కూలీల సంఖ్య గణనీయంగా తగ్గిందని వెంటనే కూలీల సంఖ్య పెంచి వారికి ఉపాధి కల్పించకపోతే కఠినంగా వ్యవహరిస్తామని ఏపీడి నంద కుమార్ రెడ్డి, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి లు ఘాటుగా హెచ్చరించారు. బుధవారం ఎఫ్ఎలతో జరిగిన సమీక్ష లో వారు మాట్లాడుతూ బాలి రెడ్డి గారి పల్లిలో 7422 మంది కూలీలను ఏర్పాటు చేసిన క్షేత్ర సహాయకుడు శ్రీకాంత్ రెడ్డిని ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో ప్రతి క్షేత్ర సహాయకుడు కూలీల సంఖ్యను ఎందుకు పెంచలేకపోతున్నారని నిలదీశారు. నేటి నుండే ప్రతి క్షేత్ర సహాయకుడు ప్రతి గ్రామం పర్యటించి కూలీల సంఖ్య పెంచడంతోపాటు పశుగ్రాసం పెంపకం, లేబర్ సర్టిఫికెట్ పొందడానికి అదేవిధంగా కూలీలకు బీమా సౌకర్యం చేయించడానికి వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ సమీక్షలో ఏపీవో అంజనప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు పుష్పకుమారి, సుజాత, బాలగంగాధర్ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



## ఒకే ఒక్క రుణం

తంబళ్లపల్లె మే 7 ప్రభాతవార్త : ప్రభుత్వం ఈమధ్య ఎస్సీ లకు విడుదల చేసిన సబ్సిడీ రుణాల జాబితాలో తంబళ్లపల్లె మండలానికి ఒకే ఒక్క రుణం మంజూరు చేయడంపై దళిత వర్గాలు బగ్గు మన్నాయి. బుధవారం తంబళ్లపల్లె ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ వేటా మల్లికార్జున, ఎమ్ ఎస్ పి నాయకుడు గంగాధర్ లు స్థానిక మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, బేరి శ్రీనివాసులు, సిద్ధమ్మ, సుధాకర్ రెడ్డి, అల్లావుద్దీన్, రెడ్డప్ప సహకారంతో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. మండలంలో సుమారు 2 వేల దళిత నిరుద్యోగ లబ్ధిదారులు ఉన్నారని అలాంటిది ఒక్క రుణం తో సరిపెట్టడం సమంజసం కాదని మండలానికి కనీసం 20 రుణాలు మంజూరు చేయకపోతే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని ఎంపీడీవో కు వినతిపత్రం ఇచ్చారు.



## తాగునీటి సమస్యలు పరిష్కరిస్తాం

### ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినోద్ కుమార్.

తంబళ్లపల్లె మే 7 ప్రభాతవార్త. మండలంలోని తాగునీటి సమస్యలు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి సూచనలతో పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని ఆర్ ఎన్ తాండ పంచాయతీ ఎద్దుల వారి కోట, పంచాలమర్రి, ఎద్దులవారిపల్లె, బాలిరెడ్డిగారి పల్లె, కోసువారిపల్లి పంచాయతీలలో సుడిగాలి పర్యటన చేసి తాగునీటి సరఫరా కు పైపులైన్ పనులు పరిశీలించి పనులలో నాణ్యత లోపం లేకుండా త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అదేవిధంగా నీటి సౌకర్యం లేనిచోట రైతుల ప్రైవేట్ బోర్ల నుండి టైఅప్, లేదా ట్యాంకర్లతో నీటి సరఫరాకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు సహకారంతో తాగునీటి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట జనసేన మండల నాయకుడు ఎద్దుల నరసింహులు, బోర్ మెకానిక్ మాధవరెడ్డి, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## సీఎం మానస పుత్రిక విజన్ 2047 ఆర్థిక ప్రణాళిక సర్వే

తంబళ్లపల్లె మే 7 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానస పుత్రిక స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గానికి ఆర్థిక ప్రణాళిక సర్వే రూపొందిస్తున్నట్లు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సర్వే కార్యాలయాన్ని ప్రారంభించి అందులో పని చేసే మహిళా పోలీసులకు ఆయన ప్రతి మండలంలో వ్యవసాయ పంటలు, పండ్ల తోటల పెంపకం, పాడియావులు, గొర్రెలు, చేపల పెంపకం రైతులకు గిట్టుబాటు ధరకు కోల్డ్ స్టోరేజ్ లు, వ్యవసాయ అనుసంధాన నిరుద్యోగం, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు, ప్రజల ఆర్థిక స్థితి, భవిష్యత్తు ప్రణాళిక, ఇలా పలు అంశాల ఆర్థిక పరిపుష్టి కోసం ప్రజల నుండి ఆర్థిక ప్రణాళిక సర్వే సంబంధిత అధికారుల నుండి సేకరించి నమోదు చేయాలని సూచించారు. ఈ సర్వే నివేదికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలని రాష్ట్ర భవిష్యత్తుకు ఈ సర్వే కీలకంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమం ఏడాది పాటు నిర్వహించి పూర్తిస్థాయి నివేదికలు ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు. ఆయన వెంట కార్యాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.



## ట్యాంకర్లతో మంచినీటి సరఫరా

కలికిరి, మే 7, ప్రభాతవార్త: మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో ఉన్న రక్షిత మంచినీటి బోరులో పూర్తిగా మంచినీరు అడుగంటింది. దీంతో గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తింది. గ్రామంలో 2 00 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. మంచినీటి సమస్య తలెత్తడంతో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ స్పందించి మంచినీటి సమస్యను అధికారులకు సమాచారం ఇచ్చి ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేసి సమస్య పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవాజ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఒప్పందాలపై వాస్తవాలు మాట్లాడాలి

చాపాడు. మే 7.ప్రభాతవార్త రాష్ట్రంలో విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాలపై ప్రజలకు అర్థమయ్యేలా మాట్లాడాలే కానీ వారిని తప్పు దోవ పట్టించడం మంచి పద్ధతి కాదని తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధి పిచ్చి పాటి మునిశేఖర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2022లో అప్పటి ముఖ్యమంత్రి హోదాలో నీవు కాదా యాక్సెస్ యూనిట్కు 5 రూపాయల 12 పైసలు చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నదని మాజీ ముఖ్యమంత్రి జగన్ను ఆయన విమర్శించారు. 2024 కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతయాక్సెస్ తో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత యూనిట్కు 4 రూపాయల 60 పైసల అనగా గత ప్రభుత్వం కంటే 52 పైసలు తగ్గించి ప్రభుత్వానికి అటు ప్రజల పైన2719 రూపాయలు భారం తగ్గించిన విషయం వాస్తవం కాదా అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ప్రజలకు మేలు జరిగేలా చూడాలని కోరారు.

## నజరుల్లా షా ఆస్తుల అభివృద్ధే కమిటీ ప్రధాన ధ్యేయం

ప్రొద్దుటూరు మే 7 ప్రభాతవార్త నజీరుల్లా షా వీలునామాలు పొందుపరచిన అంశాల మేరకే సమాజ హితం ఆరాధన భావంతోనే ఆస్తులను అభివృద్ధి చేయడమే నజరుల్లా షా ఆస్తుల అభివృద్ధి కమిటీ ప్రధాన ధ్యేయమని సెక్రటరీ అడ్వకేట్ దాదా పీర్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక నజారుల్లా షా కల్యాణ మండపంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నజారుల్లా షా ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా సమాజ హితమే ధ్యేయంగా దర్గా, మజీదు షాదీఖానా ఏర్పాటుచేశామని తెలిపారు. 1944 లో సాహెబ్ వీలునామా వ్రాశారని, స్వతహాగా కమిటీ ఏర్పాటు చేసి కుమారులను శిష్యులను కమిటీ లో చేర్చి ఆస్తి విక్రయం చేయకూడదని తెలిపి ఉన్నారని, కుమారులకు కూతురు లకు ఆస్తితో ఎటువంటి సంబంధం లేదని 1976 లో రిజిస్టర్ చేశారని, ఆయన కోరిక మేరకు ఇక్కడ మస్జిద్ ఏర్పాటు చేశామని, షాదీఖానా నిర్మించామని వివరించారు. షాదీఖానా నిర్మాణానికి ముక్తియార్ దాదాపు 30 లక్షల విరాళం ఇచ్చారని, 1945 లో దొంగ డాక్యుమెంట్లు తయారు చేసి క్లెయిమ్ చేశారని, హైకోర్టు కూడా ఫోర్జరీ డాక్యుమెంట్ అని తేల్చారన్నారు. ఇప్పటికీ పిటిషన్ లు వేసి దొంగ డాక్యుమెంట్లను ఒరిజినల్ డాక్యుమెంట్ గా రుజువు చేసే ప్రయత్నం చేస్తున్నారని, 24876 ఆఫ్ 2023 రిట్ పిటిషన్ లో బిడ్డలుగా తమకు హక్కు ఉందని, ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని అంటున్నారని తెలిపారు. 87 ఆఫ్ 2000 సూట్ ఫైల్ చేశారని, అప్పీల్ చేసినా కోర్టు డిస్మిస్ చేసిందని, వీరి ఉద్దేశం కోట్ల రూపాయల ఆస్తులు కొట్టేయాలనే దురాలోచనే అన్నారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ కి సంబంధం లేదని, తప్పుడు సమాచారాన్ని ప్రజలలోకి చేరవేయటం సమంజసం కాదన్నారు. సమాజ హితం కోసమే కమ కమిటీ పని చేస్తుందని వివరించారు. ఇకమీదట తప్పుడు ప్రకటనలు ప్రచారం చేస్తే వాటిపై న్యాయపోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ ఇనాయతుల్లా, ట్రెజరర్ నూరుల్లా, జాయింట్ సెక్రటరీ ఆర్టీసీ బాబా, సభ్యులు బొల్లవరం బాషా, షకీల్ అహ్మద్, ఇక్బాల్, అడ్వకేట్ జిలానీ బాష, ఆయూబ్, షామీర్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మిట్స్ విద్యార్థి దుర్మరణం

### మరో విద్యార్థి పరిస్థితి విషమం

మదనపల్లి క్రైమ్ మే 7 ప్రభాతవార్త. అంగళ్లులో రోడ్డు ప్రమాదంలో మిట్స్ కళాశాల విద్యార్థి దుర్మరణం చెందగా, మరో విద్యార్థి తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. పెద్దమండెం మండలంలోని కలిచర్ల గ్రామం, శెట్టివారిపల్లికి చెందిన వెంకటేష్ కొడుకు జి.వెంకటరమణ(22) మిట్స్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్నాడు. ముగ్గురు స్నేహితులతో బైకుపై కాలేజీకి వెళుతుండగా అంగళ్లులో ఎదురుగావస్తున్న మరో బైకు ఢీకొంది. దీంతో వెంకటరమణ, శశిధర్ రోడ్డుపైన పడిపోయారు. అదే సమయంలో అటుగా వచ్చిన ట్రాక్టర్ వెంకటరమణ మీద దూసుకెళ్లింది. వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందగా, శశిధర్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన అతన్ని 108 వాహనంలో మదనపల్లి ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తిరుపతికి రిఫర్ చేశారు. మృతి చెందిన వెంకటరమణ దేహాన్ని శవ పరీక్షల నిమిత్తం మదనపల్లి ఆసుపత్రి మార్చురికి తరలించారు. ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## 65 లక్షలు దుర్వినియోగంపై కేసు నమోదు

మదనపల్లి క్రైమ్ మే 7 ప్రభాతవార్త. బి.కొత్తకోట ముత్తూట్ ఫైనాన్స్ లో రూ. 65.76 లక్షలు దుర్వినియోగం చేసి, సొంత అవసరాలకు వాడుకున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎఐ జీవన్ గంగానాథ్ బాబు తెలిపారు. సీఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బి.కొత్తకోటకు చెందిన దూదేకుల ఇమ్రాన్ భాష, జె.హరీష్, ఎం.హరికృష్ణ లు ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంకు లో పనిచేస్తున్నారు. . గోల్డ్ లోన్ కు సంబంధించి కస్టమర్ల దగ్గర డబ్బు తీసుకుని బ్యాంకుకు జమ చేయకుండా సొంత అవసరాలకు వాడుకున్నారు. మీరు కాల్ చేసిన మొత్తం రూ.65.76 లక్షలుగా గుర్తించారు. ఉద్యోగుల చేసిన మోసాన్ని తెలుసుకున్న ముత్తూట్ ఫైనాన్స బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎస్.దేవరాజు బి కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సి ఐ తెలిపారు. ముత్తూట్ ఫైనాన్స్ లో ఉద్యోగులు చేసిన మోసాన్ని తెలుసుకున్న కస్టమర్లు ఆందోళనకు గురవుతున్నారు.

## డీలర్లకు ఈపాస్ మిషన్ పైన శిక్షణ కార్యక్రమం

కమలాపురం మే07 ప్రభాతవార్త నగర పంచాయతీ లోని వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయం నందు కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని కమలాపురం, ఎర్రగుంట్ల, వీరపు నాయనిపల్లె మరియు వల్లూరు మండలాల ఎరువుల డీలర్లకు ఈ పాస్ మిషన్ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ పాస్ మిషన్ లు గతంలో ఎల్ వో వెర్షన్ తో పనిచేస్తున్నవి ఇప్పుడు కొత్తగా ఎల్.1 వర్షన్ ఈ పాస్ మిషన్లు అందజేయడం జరిగింది. వ్యవసాయ శాఖ మరియు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కొత్త ఎల్ 1 వర్షన్ ఈ పాస్ మిషన్లు డీలర్లకు అందజేయడం జరిగింది. అలాగే ఈపాస్ మిషన్ల పనితీరు గురించి వివరించడం జరిగింది. రైతులకు ఎరువుల డీలర్లు అందరూ ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మవలెనని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జోనల్ ఆఫీసర్ రమణారెడ్డి మాట్లాడుతూ ఎరువుల డీలర్లకు ఎరువులు స్టాక్ వచ్చిన వెంటనే ఈ పాస్ మిషన్ లో నమోదు చేసుకొని రైతులకు ఈపాస్ మిషన్ ద్వారా అమ్మాలని తెలిపారు అలాగే ఎరువుల కొరత ఎక్కడా లేదని రాదని కూడా రైతులకు తెలిపాలని తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి వారి కార్యాలయం వ్యవసాయ అధికారి గోవర్ధన్ గారు,మండల వ్యవసాయ అధికారి ఏం సరస్వతి,కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సేల్స్ మేనేజర్ శివారెడ్డి, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.



## మాస్ లీడర్ సుగవాసి పాలకొండ రాయుడు నివాళులర్పించిన అతికారి కృష్ణ



సిద్ధవటం మే 7.ప్రభాతవార్త మాస్ లీడర్ సుగవాసి పాలకొండ్రాయుడు అని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ అన్నారు బుధవారం ఆయన రాయచోటిలో పాలకొండ్రాయుడు మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ మాట్లాడుతూ నాలుగు, పర్యాయాలు, ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం ఎంపీగా గా పనిచేసిన పెద్దాయన పాలకొండ్రాయుడు మృతి ఉమ్మడి కడప జిల్లాలో తీరని లోటు అన్నారు నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసమే పాటు పడ్డారని, ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని ఆయన అన్నారు ఆయన ఆత్మకు శాంతి కలిగి వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని అతి కారి కృష్ణ అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, అ తికారి చిన్నవెంకటయ్య సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య సుధా మురళి పి గంగయ్య విజయ్ సామా బాలకృష్ణ శ్రీకాంత మునిస్వామి మందపల్లి ప్రభు కూటమి నేతలు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలసిన డాక్టర్ ఎన్.సేతు

మదనపల్లె, మే 7 ప్రభాతవార్త : పట్టణంలోని విజయభారతి విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు బుధవారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషాతో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సిఎంకు సావదానంగా వివరించారు. విద్యాశాఖామంత్రి నారాలోకేష్‌బాబుతో చర్చించి పరిష్కరించడానికి సానుకూలంగా నిర్ణయం తీసుకోవడం జరుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రతి సమస్యను ఎంతో శ్రద్ధతో ఆలకిస్తారని కొనియాడారు. ప్రైవేటు విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలపై చెప్పిన వెంటనే సానుకూలంగా స్పందించడంపై హర్షణీయమన్నారు. ముందుగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా విజయభారతి విద్యాసంస్థల అధినేత సేతను స్వయంగా ముఖ్యమంత్రి పరిచయ కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా సిఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిజేస్తున్నట్లు సేతు పేర్కొన్నారు.



ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే, సేతులు

## ఘనంగా శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీదేవి జయంతి



అమ్మవారి పూజాసామాగ్రిలను తీసుకెలుతున్న దృశ్యం

మదనపల్లె, మే 7 ప్రభాతవార్త : పట్టణంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి జయంతిని బుధవారం ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓంప్రకాష్, ప్రధాన కార్యదర్శి దేవతాసతీష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య హాస్టల్ నుంచి భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారన్నారు. ఈ ఏడాది పదవ తరగతి, ఇంటర్‌మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరిగిందన్నారు. అమ్మవారి పుష్పపల్లకి, ఊరేగింపు అమ్మవారి గుడినుంచి నెహ్రూబజార్, కమ్మవీధి, శాస్త్రీవీధి, నెహ్రూబజార్, అప్పారావు వీధి మీదుగా అమ్మవారి గుడి వరకు జరుగుతుందతన్నారు.

## వైభవంగా శ్రీ వాసవి జయంతి

దువ్వూరు, మే 07, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దువ్వూరులోని అమ్మవారి శాల వీధిలో వెలిసి ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నందు బుధవారం వాసవీ జయంతిని ఆర్య వైశ్య సంఘం సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా అమ్మవారికి విశేష పూజా కార్యక్రమలు, అభిషేకాలు, అలంకరణ, గణపతి హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, అభిషేకములు, పంచామృత సుగంధ పరిమళ ధృవ అభిషేకాలు, అమ్మవారు అలంకరణ, మహా మంగళ హారతి, మంత్ర పుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. అలాగే రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అక్కడికి వచ్చిన ఆర్యవైశ్య భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు లింగం పట్టాభిరామయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలి

బద్వేలు అర్బన్ మే 7, ప్రభాత వార్త రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా బద్వేల్ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి మోకాళ్లపై నిలబడి కార్మికులు నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాములో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తున్న సమయంలో టిడిపి నాయకులు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలన్నింటిని పరిష్కారం చేస్తామని చెప్పి హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమని, అలాగే స్థానిక మున్సిపాలిటీలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరియు ఎక్స్‌గ్రేషియాలు, మట్టి ఖర్చుల డబ్బులు కూడా చెల్లించకపోవడం చాలా బాధాకరమన్నారు .గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయలేదని, పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన రక్షణ పరికరాలను సైతం ఇచ్చేందుకు అనుమతులు లేవని చెప్పడం హాస్యాస్పదమన్నారు. కార్మికుల సమస్యల పట్ల అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు కృషి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె.నాగేంద్రబాబు, పట్టణ నాయకులు ఎస్. రాయప్ప, యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కోశాధికారి శివకుమార్, పట్టణ కమిటీ సభ్యులు రామయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా వాసవి మాత జయంతి వేడుకలు

: విశేష సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు





**బద్వేలు అర్బన్ ,మే 7, ప్రభాతవార్త :**
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను బుధవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి. సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజు, రాయిపెద్ది సబ్బరామశర్మ ఆధ్వర్యంలో వాసవి అమ్మవారి వివిధ రకాల ప్రత్యేక హోమాలు, అభిషేకంతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వాసవిమాత జయంతిని పురస్కరించుని తెల్లవారుజాము నుంచే పలువురు ఆర్యవైశ్యులు భక్తి,శ్రద్దలతో అమ్మవారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించి తమభక్తిని చాటుకున్నారు. అలాగే సాయంకాలం ఆర్యవైశ్య మహిళలచే సామూహిక కుంకుమార్చన , అనంతరం వాసవిదేవి అలంకారంతో గుడి ఉత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షులు దేవి, మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, గంగిశెట్టి ధనమ్మ ల ఆధ్వర్యంలో మువురు దాతల సహకారంతో బంగారు చిలుకను మహాలక్ష్మిదేవాలయం నుండి ప్రత్యేక పూజలతో వాసవిమాత అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ప్రసాదాలు అందజేశారు

**వాసవిమాత అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీవో :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని పురస్కరించుకుని బుధవారం ఆర్డీవో చంద్రమోహన్, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, అర్బన్ ఎస్ఐ మాడి శెట్టి సత్యనారాయణతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి. సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజు సాదరంగా ఆహ్వానం పలికి శాలువా పూలమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఆర్డీవో, కార్పోరేషన్ డైరెక్టర్, ఎస్ఐలు మాట్లాడుతూ వాసవిమాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట సురేష్‌బాబు, తులసి శివానంద, మరియు కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రజల గొంతుక కావాలి



పరిశీలకుల సమావేశంలో పాల్గొన్న జగన్,

**రాజంపేట అర్బన్, మే7 ప్రభాతవార్త**
రాష్ట్రంలో అధికార పక్షం దారుణాలు ఎండగడుతూ ప్రజల గొంతుకగా మారి ప్రజల్లో పార్టీకి మంచి పేరు తీసుకురావాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. బుధవారం తాడేపల్లిలో వైసిపి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుల సమావేశంలో జిల్లా నుంచి ఎంపీ మేడా రఘునాథ రెడ్డి , రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలుగా ఆత్మకి ప్రజలు వ్యతిరేకత కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ పార్టీకి పూర్వం తీసుకరావడంలో పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు, రీజనల్ కోఆర్డినేర్లు క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వాటిని నడిపించాలని కోరారు. పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులు ఆయా నియోజకవర్గాల నాయకులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు,రీజనల్ కోఆర్డినేటర్ లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , బొత్స సత్యనారాయణ, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎంపీ మేడా రఘునాథ రెడ్డి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి,పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు పలు అంశాలపైన చర్చించడం జరిగింది.

## వైభవంగా శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు



**ఒంటిమిట్ట మే 07( ప్రభాతవార్త)**
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్లో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్య వైశ్యులు ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మండల పురోహితులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ఏలేశ్వరం .బాలు స్వామి ముందుగా ఆలయ స్వస్తి పుణ్యావాచనము మహాగణపతి పూజ నిర్వహించడం జరిగింది. అంతకుముందు నిర్వాహకులు ఆలయాన్ని మామిడి తోరణాలతో అలంకరించారు. గ్రామంలోని వైశ్య కన్యకలను , మహిళలను కలిసాలు తీసుకొని భజంత్రీలతో ఆలయం వద్దకు తీసుకుని వచ్చారు.108 కళాశాలతో శ్రీ వాసవి కన్యాపరమేశ్వరి మాత మూలవిరాట్ కు, ఉత్సవ మూర్తికి పురుష సూక్త ,శ్రీ సూక్త ప్రకారంగా వైదిక మంత్రంగా స్నపన కార్యక్రమాలు నిర్వహించి పంచామృతంతో అభిషేకించడం జరిగింది. నూతన వస్త్రాలు, రకరకాల పుష్పాలతో ఆభరణాలతో చక్కగా అలంకరించి పల్లెకిపై అమ్మవారిని ఆసీనులను గావించారు. ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్రనామ, అష్టోత్తర కుంకుమార్చన మహా నివేదన, మంగళ హారతి నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు. సాయంత్రం నిర్వాహకులు గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యావన్మంది ఆర్యవైశ్యులు గ్రామ ప్రజలు పాల్గొని యధాశక్తిగా అమ్మవారికి టెంకాయ ,కర్పూరం, తాంబూలం, పండ్లు, ఫలాలు భక్తితో నోసంగి వారి కృపకై పాత్రులై గ్రామోత్సవాన్ని విజయవంతం చేశారు.

ఈరోజు ప్రభుత్వ పెన్షన్ కార్యాలయము నందు ఉచిత మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని 7 5 20 25 ఉదయం 10:30 గంటలకు ప్రారంభించాం : ఈ కార్యక్రమాన్ని కడప మండల ఇంచార్జ్ తహసిల్దార్ శివారెడ్డి గారు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సభ్యులు ఇటువంటి మంచి కార్యక్రమానికి పూనుకున్నందుకు వారందరికీ అభినందనలు తెలియజేశారు ప్రభుత్వ పెన్షనర్లు ప్రజల లోభాగమే కాబట్టి వారు ప్రజాసేవ చేయడం చాలా సంతోషదాయకం అన్నారు తర్వాత ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి రామమూర్తి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షనర్లు వాలంటరీగా ఈ యొక్క కార్యక్రమం చేపట్టుటకు ఆర్థిక సహాయం చేసిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు అనేక సామాజిక కార్యక్రమంలో పాలు పంచుకొనుటలో ప్రభుత్వ పెన్షన్ సభ్యుల యొక్క దాతృత్వం మరువలేనిది ఈరోజు ఈ కార్యక్రమం ప్రభుత్వ పెన్షన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ ముని రెడ్డి గారు కోశాధికారి నూనె నగేష్ వైస్ ప్రెసిడెంట్ టి నారాయణ సుభాన్ వెంకటసుబ్బయ్య జెవి నారాయణ టి నారాయణ ఎన్ రామ్మూర్తి నాయుడు ఏ గంగాధర్ నారాయణ ఏఈ సత్యరాజు టి సుబ్బరాయుడు ఏవి రమణ రామ మోహన్ రెడ్డి చిన్న రాయుడు శ్రీనివాసులు నగేష్ ఇతర అధికంగా సాయం చేశారు మరి ఈ కార్యక్ర మంలో చలపతి గౌడ్ రాయుడు జయ రాయుడు లక్ష్మయ్య మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## విపత్కర పరిస్థితుల్లో రక్షణ కోసమే మాక్ డ్రిల్

- ఆర్డీఓ శ్రీనివాసులు, సీఐ కొండారెడ్డి

**గాలివీడు, మే 7(ప్రభాతవార్త):**
విపత్కర పరిస్థితుల్లో తమతో పాటు తోటి వారిని రక్షించడం కోసమే మాక్ డ్రిల్ నిర్వహించినట్లు రాయచోటి ఆర్డీఓ శ్రీనివాసులు, లక్కిరెడ్డిపల్లి సీఐ కొండారెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని తూముకుంట గ్రామం సోలార్ పవర్‌ప్లాంట్‌లో అగ్నిమాపక సిబ్బందితో కలిసి మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజల భద్రత మరియు అప్రమత్తత కోసమే ఈ మాక్ డ్రిల్ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అంతామాత్రన ప్రజలు భయపడాల్సిన పనిలేదన్నారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా ప్రవర్తించాలో తెలుసుకోవడం కోసమే అవగాహన కల్పించామన్నారు. అంతేగాక తమ చుట్టూ అనుమానాస్పదంగా ఎవరైనా ఏమైనా కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా భవిష్యత్తులో మరిన్ని మాక్ డ్రిల్స్ నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గాలివీడు తహసీల్దార్ భాగ్యలత, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి, గాలివీడు ఎస్ఐ రామకృష్ణ, లక్కిరెడ్డిపల్లె ఎస్ఐ రవీంద్ర, ఆర్ఐ బాలాజీ, పోలీసు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



# సివిల్ మాక్ డ్రిల్ విజయవంతం



**రాయచోటి మే 07 ప్రభాత వార్త**
రాజంపేట డివిజన్ మంగంపేట లోని ఏపీఎండిసి వద్ద నిర్వహించిన సివిల్ మాక్ డ్రిల్ విజయవంతంగా పూర్తయిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో భారతదేశ హోం శాఖ ఆదేశాల మేరకు భారత పౌరులు ఏ విధంగా సన్నద్ధంగా ఉండాలో తెలియజేసేందుకు దేశవ్యాప్తంగా సివిల్ మాక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని దీనిలో భాగంగా అన్నమయ్య జిల్లాలోని మంగంపేట లోని ఏపీఎండిసి వద్ద నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమం విజయవంతమైందని పేర్కొన్నారు. శత్రుదేశం నుంచి మనదేశంలోని ఏ ప్రాంతం మీదైనా లేదా డ్యాములు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు డిజిటల్ నెట్వర్కులు వంటి ముఖ్యమైన వ్యవస్థల మీద దాడి జరిగినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలో తెలియజేసేందుకే ఈ మాక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మంగంపేట లోని ఏపీఎండిసి వద్ద అత్యవసర పరిస్థితులలో సిబ్బంది మరియు ప్రజలు ఏ విధంగా అప్రమత్తమవ్వాలో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని పోలీస్ రెవెన్యూ మరియు అగ్నిమాపక శాఖల ఆధ్వర్యంలో నిర్వహించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ సివిల్ మార్క్ డ్రిల్ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం 04 గంటల 05 నిమిషాలకు సైరన్ మోగించి ప్రారంభించామన్నారు. 04 గంటల 15 నిమిషాలకు దగ్గరలోని ప్రజలందరికీ మెసేజ్లు మరియు ఇతర మార్గాల ద్వారా అప్రమత్తం అవ్వాలని సూచించామన్నారు. ఏపీఎండిసి, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, కార్మిక శాఖ, తదితర శాఖల సమన్వయంతో ప్రభావిత ప్రజలకు అవసరమయ్యే చర్యలు చేపట్టామన్నారు. ఎలక్ట్రిక్ ఫెయిల్యూర్ ద్వారా బ్లాక్ అవుట్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను సాయంత్రం 06 గంటల నుండి ప్రారంభం నుంచి 08:30 గంటల వరకు చేపట్టామన్నారు. ప్రజలకు అవసరమైన సూచనల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. దాడులు జరిగినప్పుడు ప్రజలను ఉంచేందుకు సురక్షిత ప్రాంతాలను కూడా గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి అనిల్ కుమార్, ఏపీఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, ఓబులవారిపల్లి ఎస్సై, తాసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ దేశ ప్రజలందరి విజయం

:బీజేపీ జిల్లా పార్లమెంటు కన్వీనర్ సుబ్బరాయుడు

**బద్వేలు అర్బన్ ,మే 7, ప్రభాతవార్త :**



సహనంతో ఉన్న భారత్‌ను రెచ్చగొట్టిన భారత్‌ను ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్ సరైన బుద్ధిచెప్పిందని బీజేపీ జిల్లా పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు పేర్కొన్నారు. కాశ్మీర్‌లోని పెహల్గాంకు వెళ్లిన యాత్రికులను ఉగ్రవాదులు దాడులు జరిపి అతి దారుణంగా చంపారని,ఇందుకు ప్రతీకారం గా భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో తన సత్తా చాటడం అభినందనీయమని ఇది దేశప్రజలందరి విజయమని చెప్పేందుకు గర్వంగా ఉందన్నారు. దేశ సహనాన్ని ఆసరాగా తీసుకుని పాకిస్తాన్ తనకు తానే గోతులు తవ్వుకుందని పాకిస్తాన్ చర్యలను అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నాయని ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఆదేశంలో జరిపిన సర్జికల్ స్ట్రైక్‌లో భాగంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టడం అభినందనీయమన్నారు. పార్టీల కతీతంగా ప్రతి ఒక్కరూ మోడీ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తున్నారని, ఉగ్రవాధాన్ని కూకటి వేళ్లతో పెకలించడమే భారత్ ప్రధానలక్ష్యంగా ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## వైభవంగా వాసవి మాత జన్మదిన వేడుకలు

**రాజంపేట అర్బన్, మే7 ప్రభాతవార్త**



రాజంపేట అమ్మవారిశాలలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జన్మదిన వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. తెల్లవారుజామునే ఆలయ అర్చకుడు నరసింహ స్వామి పంచామృత అభిషేకాలతో అమ్మవారికి స్నపన తిరుమంజనం మంజన సేవ నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు ఘనంగా అభిషేకాలు నిర్వహించి అలంకరణ చేశారు. అమ్మ వర్షాల మూల విగ్రహానికి ప్రత్యేక అభిషేకాల అనంతరం రంగు రంగుల పూలమాలతో, బంగారు ఆభరణాలతో అలంకరించారు. వాసవి మాత జన్మదిన వేడుకలకు ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వాసవి మాత జన్మదిన వేడుకలు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ సన్నీ శెట్టి నవీన్ కుమార్, రాజంపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గ్రందే సత్యం, చలపతి స్వీట్స్ పెంజూరినరసింహ, గూనిపూటి రమేష్, దోర్నాదుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## భారత్,పాక్ ఉద్రిక్తత పరిస్థితుల పట్ల సిద్ధం కావాలి



**బద్వేలు,మే 7 (ప్రభాతవార్త):**
ప్రస్తుతం భారత్, పాక్ మధ్య ఏర్పడిన ఉ ద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో అన్ని ప్రాంతాలలోని అధికారులు సిద్దంగా ఉండాలని డిఎస్పీ, బద్వేలు ఆర్డీవో సిబ్బందికి సూచించారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఉద్యోగులనుద్దేశించి పలుసూచనలు ఇస్తూ పాక్ భారత్‌పై జరిపిన ఉగ్రదాడిలో26 మంది చనిపోగా దానిని తీవ్రంగా పరిగణించిన భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో నిర్వహించిన దాడుల నేపథ్యంలో తిరిగి పాకిస్తాన్ వారు దాడులు చేస్తే అందుకు ప్రజలను సిద్దంగా ఉంచేలా ఇందుకోసం మాక్‌డ్రిల్ వంటి వాటిపై కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు మే 7 ప్రభాతవార్త**
ప్రొద్దుటూరు పట్టణం కొర్రపాడు రోడ్డులోని దేవరశెట్టి ఆదిలక్ష్మమ్మ జూనియర్ మరియు డిగ్రీ మహిళా కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి లు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం డివిసి శంభునాథ్ వారి సోదరులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో యాజమాన్యానికి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బద్వేలు శ్రీనివాస్ రెడ్డి జడ్పిటిసి మాజీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి టిడిపి నాయకులు బచ్చల ప్రతాప్ నంద్యాల హనుమంత రెడ్డి కుమార్ రెడ్డి ధనియాల రాఘవరెడ్డి పొలిమేర నవీన్ కుమార్ రెడ్డి పట్టణ ప్రముఖులు వల్లంకొండు మనోహర్, చందు, ఆరవేటి నాగరాజు ప్రముఖులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం పోలీస్ స్టేషన్, కోర్టులను ఆశ్రయించాలి



**రాజుపాళెం, మే 07, ప్రభాతవార్త:**
ప్రజలందరూ చట్టాన్ని గౌరవించాలని, సమస్యలు ఎదురైనప్పుడు పోలీస్ స్టేషన్‌ను కానీ, కోర్టును ఆశ్రయించి న్యాయం పొందాలని జిల్లా 2వ అదనపు జడ్జీ కె.సత్యకుమారి తెలిపారు. మండల పరిధిలోని కుమ్మరపల్లె గ్రామంలో బుధవారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాణ అవగాహణ సదస్సులో ముఖ్య అతిధిగా హాజరైన న్యాయమూర్తి కె.సత్యకుమారి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గ్రామంలో ఎఫ్ఐఆర్ నమోదు లేని ఆదర్శ గ్రామంగా గుర్తించి ఇక్కడి ప్రజలు చట్టంను గౌరవించడం దానికి లోబడి నడుచుకోవడం మంచిదని, ఎప్పుడైనా సమస్యలు ఎదురైతే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కానీ కోర్టులను ఆశ్రయించి గాని పరిష్కరించుకోవాలని తెలిపారు. డీఎస్పీ భావన మాట్లాడుతూ సైబర్ నేరాల గురించి తెలుసుకోవాలని, మోసగాళ్ల వలలో చిక్కుకొని నష్టపోకుండా జాగ్రత్తగా ఉండాలని, హెల్ప్‌లైన్ నంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. సీఐ బాల మద్దిలేటి మాట్లాడుతూ నేరగాళ్లు పలు రకాల పద్ధతులను అవలంబిస్తున్నారనరి ముఖ్యంగా సెల్‌ఫోన్ ద్వారా చాలా మోసాలకు పాల్పడటం, భయపెట్టి బ్యాంకు అకౌంట్లను ఖాళీ చేయడం ఒకటైతే, ఆన్‌లైన్ గేములు మరొకటి ఆశకు పోయి నష్టపోకుండా ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కత్తి వెంకటరమణ, లీగల్ కౌన్సిల్ మెంబర్‌లు, న్యాయవాదులు, లక్ష్మీదేవి, మెహతాబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో న్యాయసేవా విజ్ఞాణ అవగాహణ కరపత్రాలను ప్రజలకు అందించారు.

## స్విమ్మింగ్ పూల్ కాదు...ఉర్దూ జూనియర్ కాలేజ్ !!

**రాజంపేట అర్బన్, మే7 ప్రభాతవార్త**
చిన్న వర్షం వచ్చినా రాజంపేట ఉర్దూ హై స్కూల్, జూనియర్ కాలేజి స్విమ్మింగ్ పూల్ గా మారిపోతుంది గురువారం తర్వాత రాజంపేటలో ఒక మోస్తరు వర్షం పడింది. ఆ చిన్నపాటి వర్షానికే కళాశాల ముందు మొత్తం మోకాటి లోతు నీరు నిలబడి లోనికి వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. కారు ఉన్నది వర్షాలు పడే కాలం కావడం, జూన్ ఒకటి నుంచి కళాశాల క్లాసులు ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు ఉర్దూ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. వర్షం నీరు పోయేలా డ్రైనేజీ సదుపాయం కల్పించాలని కోరుతున్నారు.



డ్రైనేజ్ కాలువ కాదు, ఉర్దూ జూనియర్ కళాశాల

# బి.కోడూరు ఎస్ఐగా వెంకట సురేష్

: సీఐని కలిసిన ఎస్ఐ



**బద్వేలు అర్బన్ ,మే 7, ప్రభాతవార్త :**
బి.కోడూరు మండలం ఎస్ఐగా బుధవారం వెంకట సురేష్ బాధ్యతలు చేపట్టారు. బి.కోడూరు ఎస్ఐగా పనిచేస్తున్న రాజు ప్రొద్దుటూరుకు బదిలీ కాగా అక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న వెంకట సురేష్ బి.కోడూరు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఆయన సీఐ నాగభూషణ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బి.కోడూరు మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక నిఘా చేపడతామన్నారు. అలాగే అసాంఘీక కార్యక్రమాలకు చోటు లేకుండా చూస్తామన్నారు. విధులు బాధ్యతగా నిర్వహించి అందరి మన్ననలు పొందేందుకు కృషిచేస్తానన్నారు.

## ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలి

**మదనపల్లె, మే 7 ప్రభాతవార్త :**
ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణమన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా లస్కర్ ఏ తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకొని భారత సైనికులుచేపట్టి ఆపరేషన్స్ సింధూర్‌ను ఆయన అభినందించారు. ముష్కరుల చర్యలకు ఇది తగిన గుణపాఠం అన్నారు. ఇంకా చాలా గుణపాఠాలు ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్థాన్‌కు నేర్పించాలని ఆయన భారత ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచంలో అనేక మెజార్టీ దేశాలు భారత నిర్ణయం వెంట మద్దతుగా నిలిచాయని తెలిపారు. ఆపరేషన్ సింధూ పరిపూర్ణంగా విజయం సాధిస్తుందని ఆశించారు. యుద్దం అనివార్యమైనపుడు ఖచ్చితంగా భారత్ యుద్ధ నీతితోనే పాకిస్థాన్ దేశానికి సమాదానం చెబుతుందని తెలిపారు. ఉగ్రవాద స్థావరాలను మట్టుపెట్టినందుకు ఆర్మీ జవాన్లను ఆయన అభినందించారు.


















**అన్నమయ్య జిల్లా**

నందలూరు, ఓబులవారిపల్లె, వీరబల్లి
మొలకలచెరువు, బి కొత్తకోట,
పెద్దతిప్పసముద్రం
రాయచోటి రూరల్, రాయచోటి అర్బన్

**కడప జిల్లా**

కడప క్రైం, కడప కలెక్టరేట్, సికెదిన్నె
వల్లూరు, కల్సపాడు, మైదుకూరు రూరల్
అట్లూరు, వేముల, మైలవరం
జమ్మలమడుగు రూరల్, పులివెందుల రూరల్

ఇంటర్వ్యూ తేదిలు : 07.05.2025 నుండి 10.05.2025 వరకు మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086